RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 01 సంచిక 449 బుధవారం 28 మే 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీ వాడాలి

**ధాన్యం కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు వెల్లడించాలి**

**వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**నకిలీ విత్తనాల విక్రేతలపై అవసరమైతే పీడీ యాక్ట్**

**పలు అంశాలపై మంత్రులు, అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు**



హైదరాబాద్:

భూభారతి పేద రైతులకు చుట్టమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో సీఎం పలు అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని మంత్రులు, అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలు పర్యవేక్షించాలని తెలిపారు. మండల స్థాయిలో ధరల నియంత్రణకు కమిటీలు వేయాలని ఆదేశించారు.ఈ నెల 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలన్నారు. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలని, ఇటుకల తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు గుర్తించి పరిష్కరించాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలని సూచించారు. ఈ నెల 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలని, దీనికి సంబంధించిన పూర్తి నివేదికను జూన్ 1కి అందించాలని దిశానిర్దేశం చేశారు.నకిలీ విత్తనాల

మిగతా 2లో

## ఆధార్ ఈ-సిగ్నేచర్

**రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో కొత్త విధానం**

**సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆధార్-ఈ సంతకం**

**10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి**

**మొదటిగా మూడు జిల్లాలో అమల్లోకి**




నల్గోండ,మే 27,

తెలంగాణలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తాజాగా మరో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆధార్-ఈ సంతకం విధానం అమలు చేయనుంది. తొలుత ఆర్మూర్, కూసుమంచి కార్యాలయాల్లో ఆధార్ -ఈ సంతకం అమలు కానుంది.అవినీతిరహితంగా, పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో.. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని

మిగతా 2లో

## ఐదు లక్షల మంది ఉపాధి

**అక్టోబర్ 2 నాటికి ఐదు లక్షల మంది ఉపాధి**

**"రాజీవ్ యువవికాసం' తొలి విడతలో రూ.లక్షలోపు యూనిట్లు"**

**జూన్ 2 నుంచి మంజూరు పత్రాలు**

**మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క**



2

## దంచికొట్టిన వర్షం

**పశ్చిమ బంగాళాఖాతంలో అల్పపీడనం**

**రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షం**

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి: సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం**

**రానున్న రెండు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు: ఐఎండీ**

**పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్**



పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. హైదరాబాద్ నగరంలో సాయంత్రం నుంచి వివిధ ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. అల్వాల్, సికింద్రాబాద్, కూకట్‌పల్లి, లింగంపల్లి, సూరారం, జూబ్లీహిల్స్, బోరబండ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. రోడ్లపై వర్షపు నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ట్రాఫిక్ నిలిచిపోయి గంటల తరబడి వాహనాలు కదల్లేని పరిస్థితి నెలకొంది.. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాల వల్ల ఎలాంటి నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

2



## రెండు ముక్కలు

**ప్రణాళికలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం**

**రెండుగా విభజించి అభివృద్ధి చేయడమే లక్ష్యం**

**ఓఆర్ఆర్ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు జీహెచ్ఎంసీలో విలీనానిక కసరత్తు**

**2వేల చదరపు కిలోమీటర్లకు పెరగనున్న గ్రేటర్ మున్సిపాలిటీ**

**గ్రేటర్ విస్తరణలో భాగంగానే ఇద్దరు సెక్రటరీల నియామకం**

ఇక మున్సిపాల్ ఎన్నికల కోసం ఓఆర్ఆర్ అవతల ఉన్న మున్సిపాలిటీల్లో డిలిమిటేషన్ (వార్డుల పునర్విభజన) చేమాలని ప్రభుత్వం భావిస్తోంది. దానిలో భాగంగా ఇప్పటికే ఆ ప్రక్రియను మొదలు పెట్టింది. అయితే ఒఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను మాత్రం గ్రేటర్ పరిధిలోకి తెచ్చే ఉద్ధేశంతో అక్కడ ఎలాంటి డిలిమిటేషన్ మొదలు పెట్టలేదు. మరోవైపు ఓఆర్ఆర్ పరిధిలో, ఓఆర్ఆర్ బయట ఒకే విధమైన అభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కు వేర్వేరుగా ఇద్దరు కార్యదర్శులను నియమించారు.గ్రేటర్ ను విస్తరించడంలో భాగంగానే ఇద్దరు సెక్రటరీలను నియమించినట్లు తెలుస్తోంది. ఓఆర్ఆర్ వెంట ఉన్న 51 గ్రామాలను ఓఆర్ఆర్ లోపలి మున్సిపాలిటీల్లో కలుపుతూ గతేడాది ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో గ్రేటర్ విస్తరణ తప్పదనే సంకేతాలు ఇచ్చినట్లయింది.

హైదరాబాద్, మే 27

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ను రెండు ముక్కలు చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీనివల్ల అభివృద్ధి ఈజీ అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం ప్రయత్నాలు మొదలు పెట్టింది. అందులో భాగంగా హైదరాబాద్ మహానగరాన్ని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది.అందులో భాగంగా ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో విలీనం చేసేందుకు కసరత్తు మొదలు పెట్టింది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధి దాదాపు 625 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉన్నది. ఇక మిగిలిన మున్సిపాలిటీలను వీలినం చేస్తే జీహెచ్ఎంసీ పరిధి 2వేల చదరపు కిలోమీటర్లకు పెరుగుతుంది. అప్పుడు దేశంలోనే అతిపెద్ద నగరంగా హైదరాబాద్ నిలుస్తుంది. అప్పుడు ఓఆర్ఆర్ వరకు ఉన్న నగరాన్ని ఒక్కటే కార్పొరేషన్ గా ఉంచడమా లేక రెండు భాగాలుగా విభజించడమా అనే విషయంలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అయితే పరిపాలన సౌలభ్యం కోసం రెండు

మిగతా 2లో

## హైకోర్టు న్యాయమూర్తుల బదిలీలకు కొలీజియం సిఫార్సు

**11 హైకోర్టులకు చెందిన న్యాయమూర్తుల బదిలీకి 'సుప్రీం' ప్రతిపాదన**

**ప్రతిపాదనల్లో ఏపీ, తెలంగాణ న్యాయమూర్తులు**

**కేంద్ర ఆమోదం అనంతరం అమల్లోకి బదిలీలు**

దేశంలో 11 హైకోర్టులకు చెందిన 21 మంది న్యాయమూర్తుల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం ప్రతిపాదించింది. సోమవారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్. గవాయ్ అధ్యక్షత జరిగిన సుప్రీంకోర్టు కొలీజియం సమావేశంలో ఈ ప్రతిపాదనలు చేశారు. కొలీజియం ఈ ప్రతిపాదలను కేంద్రానికి పంపింది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత ఈ బదిలీలు అమల్లోకి వస్తాయి. కొలీజియం చేసిన ప్రతిపాదనల్లో ఏపీ, తెలంగాణకు చెందిన న్యాయమూర్తులు కూడా ఉన్నారు.



2



## పద్మ పురస్కారాలు

**పద్మ శ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణ మాదిగ**

**నటి శోభనకు పద్మభూషణ్ ప్రదానం**

**పద్మ విభూషణ్ అవార్డును అందుకున్న రిటైర్డ్ సీజేఐ జస్టిస్**

**రాష్ట్రపతి చేతుల మీదుగా ఢిల్లీలో రెండో విడత ప్రదానోత్సవం**

**విశేష సేవలందించిన పలువురికి ప్రతిష్మాత్మక పురస్కారాలు**

2

మన ప్రజాప్రతినిధి
బుధవారం 28-05-2025

## పద్మ పురస్కారాలు

ఢిల్లీ: దిల్లీలో పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పలు రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను ప్రదానం చేశారు. రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ అవార్డును అందుకున్నారు రిటైర్డ్ సీజేఐ జస్టిస్ జగదీశ్ సింగ్ ఖేకర్. సినీనటి శోభన, కన్నడ నటుడు అనంత్ నాగ్ పద్మభూషణ్ అందుకోగా, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు.దిగ్గజ ఫోక్ సింగర్ శారద సిన్హా మరణానంతరం పద్మ భూషణ్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆమె కుమారుడు అన్షుమాన్ సిన్హా శారద తరఫున అందుకున్నారు.మరణానంతరం ఎంపికైన కుముదిని రజినికాంత్ తరఫున ఆమె మనవడు పద్మ విభూషణ్ అవార్డును అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వి.రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. ప్రధానమంత్రి వద్ద ఎకనమిక్ అడ్వైజరీ కౌన్సిల్ ఛైర్మన్‌గా పని చేసిన బిబేక్ దేబ్రోయ్ పద్మ భూషణ్ అవార్డుకు ఎంపిక కాగా, ఆయన భార్య పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్ రెడ్డి, ధర్మేంద్ర ప్రధాన్, ప్రహ్లాద్ జోషీ సహా పలువురు హాజరయ్యారు. అవార్డు గ్రహీతల కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సంతోషాన్ని పంచుకున్నారు.

## ఆధార్ ఈ-సిగ్నేచర్ సిస్టమ్

అమలు చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆధార్ -ఈ సంతకం ధానాన్ని కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని.. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశివంచారు. ఈ ఆధార్-ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు సచివాలయంలోని తన కార్యాలయంలో.. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి.. స్లాట్ బుకింగ్ విధానం, పనిభారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ.. స్లాట్ బుకింగ్‌తోపాటు.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా.. ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని వెల్లడించారురాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో.. ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పొంగులేటి అధికారులకు సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్ఆర్‌వోలను నియమించారు. అవినీతి లేకుండా.. ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ.. ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచే విధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలని శ్రీనివాస రెడ్డి సూచించారురిజిస్ట్రేషన్ల వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం.. స్లాట్ బుకింగ్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్యాలయాల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. మంచి ఫలితాలు రావడంతో మే 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేశారు. ఈ రెండు విడతలు కలిపి.. 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని మంత్రి పొంగులేటి వివరించారు.

## వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్

## మదన్ లాల్ గుండెపోటుతో మృతి

ఖమ్మం వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ గుండెపోటుతో మృతి చెందారు. కొద్దీ రోజులుగా అనారోగ్యంతో ఏఐజీ చికిత్స పొందుతున్న మదన్ లాల్, వైసీపీ నుండి 2014 లో వైరా నుండి ఎమ్మెల్యే ఎన్నికయ్యారు. ఆతర్వాత కొద్దీ కాలానికి బీఆర్ఎస్ చేరారు. 2018, 2023 లో జరిగిన ఎన్నికల్లో వైరా నుండి బీఆర్ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీచేసిన ఓటమి చెందారు. ప్రస్తుతం వైరా బీఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ గా కొనసాగుతున్నారు. మదన్ లాల్ స్వగ్రామం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం ఈర్లపూడి గ్రామం. మదన్ లాల్ ఈర్లపూడి సర్పంచ్ గా పనిచేసి ఆతర్వాత వైసీపీలో చేరి 2014లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. మదన్ లాల్ భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్యను మంజుల,మృగేందర్ లాల్,కుమార్తె మనీషాలక్ష్మి. కుమారుడు మృగేందర్ లాల్ ఐఏఎస్ తమిళనాడు క్యాడర్, కోడలు కూడా ఐఏఎస్ అధికారి.

## గంజాయి కి డబ్బులు లేక బైకులు చోరీ

హైదరాబాద్ జల్సాల కోసం దొంగతనాలు చేస్తున్న ఇద్దరు యువకులను కేపిహెచ్బీ పోలీసులు పట్టుకున్నారు. వెస్ట్ గోదావరి కి చెందిన దామోదర్, ఈస్ట్ గోదావరికి చెందిన సిద్ధూ అరెస్ట్ అయ్యాడు. గంజాయి కి బానిసైన ఇద్దరు యువకులు, గంజాయి కొనుగోలు చేసేందుకు డబ్బులు లేక బైకులు చోరీ.. వాటిని అమ్మిన డబ్బులతో గంజాయి కొంటున్నారు. కేపీహెచ్బీ లో ఐదు, మియాపూర్ లోఓ బైక్ చోరీ చేసినట్లు గుర్తించారు. కెపిహెచ్బి పోలీసులు వాహనాలను స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను రిమాండ్ కి తరలించారు.

# హైకోర్టు న్యాయమూర్తుల బదిలీలకు సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు

ఢిల్లీ: దేశంలో 11 హైకోర్టులకు చెందిన 21 మంది న్యాయమూర్తుల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం ప్రతిపాదించింది. సోమవారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్. గవాయ్ అధ్యక్షత జరిగిన సుప్రీంకోర్టు కొలీజియం సమావేశంలో ఈ ప్రతిపాదనలు చేశారు. కొలీజియం ఈ ప్రతిపాదలను కేంద్రానికి పంపింది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత ఈ బదిలీలు అమల్లోకి వస్తాయి. కొలీజియం చేసిన ప్రతిపాదనల్లో ఏపీ, తెలంగాణకు చెందిన న్యాయమూర్తులు కూడా ఉన్నారు. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్‌ను మరోసారి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ చేయాలని కేంద్రానికి ప్రతిపాదన చేసింది. కర్ణాటక హైకోర్టు నుంచి ఇద్దరు, పట్నా హైకోర్టు నుంచి ఒకరిని తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుమలత, జస్టిస్ లలితను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రతిపాదించింది. పట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిషేక్ రెడ్డిని కూడా తెలంగాణ హైకోర్టుకు పంపాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. తెలంగాణ హైకోర్టులో ఉన్న జస్టిస్ సుజల్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫారసు చేసింది.

జస్టిస్ సుజల్ పాల్ – తెలంగాణ హైకోర్టు నుంచి కోల్‌కతా హైకోర్టు
జస్టిస్ వి.కామేశ్వర్ రావు – కర్ణాటక హైకోర్టు నుంచి దిల్లీ హైకోర్టు
జస్టిస్ జమీర్ – గుహవాటి హైకోర్టు నుంచి కోల్‌కతా హైకోర్టు
జస్టిస్ మానస్ రంజన్ పాఠక్ – హైకోర్టు నుంచి ఒడిశా హైకోర్టు
జస్టిస్ నితిన్ వాసుదేవ్ సాంబ్రే – బాంబే హైకోర్టు నుంచి దిల్లీ హైకోర్టు
జస్టిస్ అశ్వనీ కుమార్ మిశ్రా – అలహాబాద్ హైకోర్టు నుంచి పంజాబ్–హర్యానా హైకోర్టు
జస్టిస్ సుమన్ శ్యామ్ – గుహవాటి హైకోర్టు నుంచి బాంబే హైకోర్టు
జస్టిస్ సంజీవ్ ప్రకాష్ శర్మ – పంజాబ్– హర్యానా హైకోర్టు నుంచి రాజస్థాన్ హైకోర్టు
జస్టిస్ వివేక్ చౌదరి – అలహాబాద్ హైకోర్టు నుంచి దిల్లీ హైకోర్టు
జస్టిస్ దినేష్ కుమార్ సింగ్ – కేరళ హైకోర్టు నుంచి కర్ణాటక హైకోర్టు
జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ – మద్రాస్ హైకోర్టు నుంచి మధ్యప్రదేశ్ హైకోర్టు
జస్టిస్ బట్టు దేవానంద్ – మద్రాస్ హైకోర్టు నుంచి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు
జస్టిస్ ఓం ప్రకాష్ శుక్లా – అలహాబాద్ హైకోర్టు నుంచి దిల్లీ హైకోర్టు
జస్టిస్ చంద్రశేఖర్ – రాజస్థాన్ హైకోర్టు నుంచి బాంబే హైకోర్టు
జస్టిస్ సుధీర్ సింగ్ – పంజాబ్– హర్యానా హైకోర్టు నుంచి పాట్నా హైకోర్టు
జస్టిస్ అనిల్ ఖేత్రపాల్ – పంజాబ్– హర్యానా హైకోర్టు నుంచి దిల్లీ హైకోర్టుజస్టిస్ అరుణ్ కుమార్ మోంగా – రాజస్థాన్ హైకోర్టు నుంచి దిల్లీ హైకోర్టు
జస్టిస్ జయంతి బెనర్జీ – అలహాబాద్ హైకోర్టు నుంచి కర్ణాటక హైకోర్టు
జస్టిస్ సి. సుమలత – కర్ణాటక హైకోర్టు నుంచి తెలంగాణ హైకోర్టు
జస్టిస్ లలిత కన్నెగంటి – కర్ణాటక హైకోర్టు నుంచి తెలంగాణ హైకోర్టు
జస్టిస్ అన్నీరెడ్డి అభిషేక్ రెడ్డి – పాట్నా హైకోర్టు నుంచి తెలంగాణ హైకోర్టు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీ వాడాలి :

విక్రేతలపై అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టాలి ధాన్యం సేకరణ దాదాపు 90 శాతం పూర్తయిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని గుర్తు చేశారు. రుతుపవనాలు 15 రోజుల ముందుగా రావడంతో మిగిలిన ధాన్యం సేకరణ ఇబ్బందిగా మారిందని, చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయని అన్నారు. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారని, కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలని, వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలని, తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండని సూచించారు. అవసరమైతే లోకల్ గోడౌన్స్ అద్దెకు తీసుకోవాలని అన్నారు. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని, సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని, నకిలీ విత్తనాల విక్రేతలపై అవసరమైతే పీడీ యాక్ట్ పెట్టాలని సీఎం సూచించారు.

## దంచికొట్టిన వర్షం

హైదరాబాద్:
పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. హైదరాబాద్ నగరంలో సాయంత్రం నుంచి వివిధ ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. అల్వాల్, సికింద్రాబాద్, కూకట్‌పల్లి, లింగంపల్లి, సూరారం, జూబ్లీహిల్స్, బోరబండ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. రోడ్లపై వర్షపు నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ట్రాఫిక్ నిలిచిపోయి గంటల తరబడి వాహనాలు కదల్లేని పరిస్థితి నెలకొంది.. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాల వల్ల ఎలాంటి నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. హైదరాబాద్ పరిధిలో అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండాలని, పోలీస్, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, హైడ్రా, విద్యుత్తు, విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రహదారులపై నీరు నిల్వ లేకుండా ట్రాఫిక్ ఇబ్బంది, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లాల్లో ఎప్పటికప్పుడు వర్షాల పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ రామకృష్ణారావును ఆయన ఆదేశించారు.
పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. దీనికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టం నుంచి 7.6 కిలో మీటర్ల ఎత్తు వరకు ఉండి, ఇది ఎత్తు పెరిగే కొద్దీ దక్షిణ దిక్కుకు వాలి ఉందని తెలిపింది. రేపు, ఎల్లుండి భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రేపు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, జనగాం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఎల్లుండి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది

# అక్టోబర్ 2 నాటికి ఐదు లక్షల మంది ఉపాధి

హైదరాబాద్:
రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు జూన్ 2 నుంచి మంజూరు పత్రాలు ఇవ్వనున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. జూన్ 10 నుంచి 15 వరకు లబ్ధిదారులకు శిక్షణ ఇచ్చి యూనిట్లు గ్రౌండింగ్ చేయనున్నట్లు తెలిపారు. అక్టోబరు 2 నాటికి దశలవారీగా అయిదు లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. మొదటి విడతలో జూన్ 2న లక్ష రూపాయల వరకు యూనిట్లకే మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంపై సచివాలయంలో భట్టి విక్రమార్క ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.జూన్ 2 నుంచి 9 వరకు అన్ని నియోజకవర్గాల్లో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు భట్టి విక్రమార్క తెలిపారు. జూన్ 10 నుంచి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జూన్ 15 తర్వాత యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అక్టోబర్ 2 నాటికి ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ప్రతీ నెలా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేయాలని, జిల్లా ఇంచార్జి మంత్రులు, కలెక్టర్లతో సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.పట్టణ ప్రాంతాల్లోని యువత గిగ్ వర్కర్లుగా ఉపాధి పొందేందుకు ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసే అవకాశం కల్పించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. రాజీవ్ వికాసం కోసం సంక్షేమ శాఖల కార్పొరేషన్ చైర్మన్లకు యువత దరఖాస్తులు చేస్తున్నారని, వాటిని పరిశీలించి జిల్లా కలెక్టర్లకు పంపించాలని తెలిపారు. పదేళ్లుగా సంక్షేమ శాఖలను, రాష్ట్ర యువతను గాలికి వదిలేశారని, తమ ప్రభుత్వం ఒక్క సంవత్సరంలోనే రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా వివిధ వర్గాల యువతకు చేయూతనిస్తోందని అన్నారు.జూన్ 2 తొలి విడతలో లక్ష రూపాయల వరకు యూనిట్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగుల పాలిట వరమని ఆమె అన్నారు. లబ్ధిదారులకు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, ఉన్నతాధికారులు సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, బాల మాయాదేవి, యాస్మిన్ బాషా, కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు ముక్కలు ?

భాగాలుగా చేయడమే ఉత్తమమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విషయమై ఢిల్లీ, ముంబై నగరాల విస్తీర్ణం, ఆ కార్పొరేషన్లు పనిచేసే తీరుపై అధ్యయనం చేయడానికి ఒక బృందం అయా నగరాల్లో పర్యటించేందుకు సిద్ధమైంది. కాగా ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం దాదాపు ఖరారు అయినప్పటికీ మొత్తాన్ని ఒక కార్పొరేషన్ గా ఉంచడమా లేక రెండుగా విభజించడమా అనేదానిపై చర్చ సాగుతోంది. ఇక మున్సిపాల్ ఎన్నికల కోసం ఓఆర్ఆర్ అవతల ఉన్న మున్సిపాలిటీల్లో డిలిమిటేషన్ (వార్డుల పునర్విభజన) చేమాలని ప్రభుత్వం భావిస్తోంది. దానిలో భాగంగా ఇప్పటికే ఆ ప్రక్రియను మొదలు పెట్టింది. అయితే ఒఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను మాత్రం గ్రేటర్ పరిధిలోకి తెచ్చే ఉద్దేశంతో అక్కడ ఎలాంటి డిలిమిటేషన్ మొదలు పెట్టలేదు. మరోవైపు ఓఆర్ఆర్ పరిధిలో, ఓఆర్ఆర్ బయట ఒకే విధమైన అభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కు వేర్వేరుగా ఇద్దరు కార్యదర్శులను నియమించారు.గ్రేటర్ ను విస్తరించడంలో భాగంగానే ఇద్దరు సెక్రటరీలను నియమించినట్లు తెలుస్తోంది. ఓఆర్ఆర్ వెంట ఉన్న 51 గ్రామాలను ఓఆర్ఆర్ లోపలి మున్సిపాలిటీల్లో కలుపుతూ గతేడాది ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో గ్రేటర్ విస్తరణ తప్పదనే సంకేతాలు ఇచ్చినట్లయింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 158 కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇందులో ఓఆర్ఆర్ లోపల 28 కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు.. ఓఆర్ఆర్ కు, ఆర్ఆర్ఆర్ కు మధ్య 18 మున్సిపాలిటీలు వాటి అవతల మొత్తం 130 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఉన్నాయి. అయితే ఢిల్లీని 2012లో పరిపాలన సౌలభ్యం కోసమని నార్త్, సౌత్, ఈస్ట్ అని మూడు భాగాలుగా విభజించి మూడు కార్పొరేషన్లుగా ప్రటించారు. అయితే ఆ తర్వాతా 2022లో తిరిగి మూడింటిని ఒకే కార్పొరేషన్ కిందకు తీసుకువచ్చారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ విస్తీర్ణం ప్రస్తుతం 1,400 చదరపు కిలోమీటర్లు. దీనివల్ల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం, ట్రాఫిక్ సమస్యలు, పారిశుధ్య నిర్వహణ వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. మరొవైపు నగర విస్తీర్ణం వల్ల అభివృద్ధి త్వరిత గతిన సాగుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగుపడాతాయన్న అభిప్రాయం కూడా ఉంది. అయితే హైదరాబాద్ నగరం , ఢిల్లీ ని ఒకే రీతిన చూడలేమని, దేశానికి ఢిల్లీ రాజధాని కావడంతో పాటు ఓఆర్ఆర్ వరకు ఉన్న హైదారాబాద్ ను చూస్తే అది ఢిల్లీ తక్కువ విస్తీర్ణంలో ఉంటుంది. కనుక గ్రేటర్ హైదరాబాద్ ను రెండు భాగాలుగా విభజిస్తే పారిపాలన సౌలభ్యానికి మంచిదన్న అభిప్రాయం ఉంది. మొత్తాన్ని రెండుగా విభజించడం రెండు ఒకేలా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాగా త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 212 బుధవారం మే 28 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# బ్యాంకు లింకేజీ రుణాల చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

-నర్సంపేట, ఖానాపూర్ మండలాల మహిళా సమాఖ్య మహాజన సమావేశాలు....
-ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి -రూ.18 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కులను నర్సంపేట మండలం సమాఖ్య సభ్యులకు అందించిన ఎమ్మెల్యే
-ఖానాపూర్ మండల సమాఖ్య సభ్యులకు రూ.10 కోట్ల 20 లక్షల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ....









నర్సంపేట/మనప్రజాప్రతినిధి,మే 28:నర్సంపేట నియోజకవర్గం నర్సంపేట మండల మహిళా సమాఖ్య సమావేశం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదే విధంగా మహిళలకు రూ.18 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును మహిళా సంఘాల బాధ్యులకు అందించారు.అనంతరం ఖానాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన మండల మహిళా సమాఖ్య మహాజన సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధ్యమతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంతో పావలా వడ్డీతో రుణాలు అందించడం ప్రారంభించి మహిళల ఆర్థికాభివృద్ధికి నాంది పలికిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు




# జవహర్ లాల్ నెహ్రూ భారతదేశ దార్శనిక నాయకుడు

-నెహ్రూ 61 వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకుల నివాళులు లోసిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం
-ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్





మనప్రజాప్రతనిధి//సిద్ధిపేట:భారతదేశ తొలి ప్రధానమంత్రి. భారతరత్న జవహర్‌లాల్ నెహ్రూ దార్శనిక నాయకుడు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని నెహ్రూ పార్కు వద్దనున్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటయోధుడు నెహ్రూ భారతదేశానికి మెరుగైన సేవలు అందించారని అయన దేశానికి అందించిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. నెహ్రూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం లౌకికవాదం మరియు సైన్స్ అండ్ టెక్నాలజీని ప్రోత్సహించారు అని అన్నారు. స్వాతంత్రంలో ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న భారతదేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థికంగా టెక్నాలజీ పరంగా ముందుకు తీసుకువెళ్లిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. అలాంటి భారతదేశాన్ని ఆర్థికంగా ముందుకు వెళ్లకుండా మోడీ ప్రభుత్వం అదానీ అంబానీలకు కట్టబెడుతూ దేశ ప్రజలను మోసం చేస్తున్నారు అని ఆరోపించారు. భారతదేశాన్ని మోదీ భ్రష్టు పట్టిస్తున్నాడు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మోడీ దాచుకుని దోచుకున్న అవినీతి సొమ్ము అంతా కక్కిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి ముద్దం లక్ష్మి గంప మహేందర్ రావు కలిముద్దీన్ పూజల గోపికృష్ణ తప్పేట శంకర్ రాములు మీసం మహేందర్. ఎల్లం యాదవ గ్యదారి మధు గాయాజుద్దీన్ వహాబ్ అజ్మత్ మంద పాండు రజిని సన మంద వనజ బొగ్గు బాల్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# శభాష్ పోలీస్ నీకే శభాష్..

**-ట్రాఫిక్ నియంత్రణకు రోడ్డు ఇరువైపులా ఉన్న ఫ్లెక్సీ బోర్డులను తొలగించిన ఎస్ఐ బాబు, పోలీస్ సిబ్బంది**





మనప్రజాప్రతినిధి//మఠంపల్లి, మే28: మఠంపల్లి మండల కేంద్రం ప్రధాన రహదారిపై వాహనాల రాకపోగాలకు ఇబ్బందులు కలిగిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తూ, ఇష్టానుసారంగా రోడ్లపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బోర్డులను, రోడ్డు పైకి వచ్చిన షాపులను, తొలగించి రోడ్డు క్లియర్ చేయించిన మఠంపల్లి ఎస్సై బాబు, పోలీస్ సిబ్బంది రెండు గంటలసేపు శ్రమించి రోడ్డుకు ఇరువైపులా దుకాణ షాపులు ఏర్పాటుచేసుకున్న ఫ్లెక్సీ బోర్డులను తొలగించడం జరిగింది. మఠంపల్లి యస్. ఐ బాబు మాట్లాడుతూ కిరాణా దుకాణం దారులు. ఇతర షాపులు యాజమాన్యం ఇస్తానుసారంగా రోడ్డుకు ఇరువైపులా ఫ్లెక్సీ బోర్డులు వంటివి ఏర్పాటు చేసి ట్రాఫిక్ అంతరానికి ఇబ్బంది కలిగిస్తున్నారు నిత్యం భారీ వాహన తిరుగుతుంటాయి ఇలా బోర్డు రోడ్డుపై ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని. రోడ్లపై ఫ్లెక్సీ బోర్డు పెట్టవద్దని. వాటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఈరోజు రహదారి ఇరువైపుల ఉన్న ఫ్లెక్సీ బోర్డులను తొలగించడం జరిగిందని అన్నారు అదేవిధంగా వాహన రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ నడిరోడ్డుపై ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేసి ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఆయనతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**-గుర్జకుంటకు డబుల్ బీటీ రోడ్డు నిర్మించాలి**
**-సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్**



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: ప్రభుత్వం పేదలకు అందించే సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గుర్జకుంటలో నిర్వహించిన సీపీఐ గ్రామ శాఖ రెండవ మహాసభకు నంగి కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అందె అశోక్ హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలకు సిబిల్ స్కోర్, నాలుగు చక్రాల వాహనాలు వంటి నిబంధనలు తొలగించి ఏలాంటి షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గుర్జకుంట గ్రామంలో రోడ్డు పూర్తిగా



ధ్వంసమై ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని డబల్ బీటీ రోడ్డు మంజూరు చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీకి పూర్వవైభవం తీసుకురావడం కోసం పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు. గ్రామ కార్యదర్శిగా నంగి కనకయ్య, సహాయ కార్యదర్శులుగా బస్వరాజు నర్సయ్య, నంగి సత్తయ్య, కోశాధికారిగా బొమ్మ అయిలయ్య, అనంతరం నూతన కార్యదర్శి కనకయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు -రేషన్ కార్డులు ఇవ్వాలి



మనప్రజా ప్రతినిధి// చేర్యాల, జనగామ: -సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుగా నిరుపేదలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోజున చేర్యాల పార్టీ కార్యాలయం లో పార్టీ మండల కమిటి సభ్యులు నాగపూరి కనకయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేశానికి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ తమ కార్యకర్తల పేర్లనే ఎంపిక చేస్తున్నారని గ్రామంలో పూర్తిగా నిరుపేదల ను గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండు చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదని అధికారం చేపట్టి రెండవ సంవత్సరం కావస్తున్న ఎన్నికల ముందు ప్రకటించిన మ్యానిఫెస్టో లోని ఫోర్ ట్వంటి వాగ్దానాలను ఇంతవరకు అమలు చేయడంలో చిత్తశుద్ధి చూపడం లేదని ఆయన అన్నారు. ప్రజలకు ఆశలు చూపి మభ్యపెట్టకుండా అర్హులైన పేద వారందరికీ ముందుగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వెంటనే ఇచ్చి ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు, ఈ లబ్ధిదారుల ఎంపికలో అవినీతికి తావు లేకుండా రాజకీయాల కతీతంగా లబ్ధిదారుల లిస్టును ఫైనల్ చేయకుంటే రాబోయే రోజుల్లో నిరుపేదలను ఏకం చేసి నిరుపేదలకు ఇండ్లు మంజూరయ్యేంతవరకు పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు,ప్రతి గ్రామంలో ఇండ్లు లేని రేషన్ కార్డులు లేని నిరుపేదలందరూ ఏకం కావాలని కాంగ్రెస్ అధికార పార్టీ చేస్తున్న అవినీతిని అడ్డుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తి రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, మండల కార్యదర్శి బండకింది అరుణ్,తదితరులు పాల్గొన్నారు

# కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలి

**పట్టణ పేదలకు ఉపాధి పని పెట్టాలి**
**ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈనెల 30న కలెక్టరేట్ ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి**



మనప్రజాప్రతి నిధి//రాజపేట:తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలనీ, పట్టణ పేదలకు ఉపాధి పనిని కల్పించాలని, రోజు కూలీ రూ. 600 ఇవ్వాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని ఈనెల 30న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలనీ తెలంగాణ?? వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు మంగళవారం రాజపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తుందని అన్నారు. ఉపాధి హామీలో కొత్త కొత్త జీవోలు, రూల్స్ తెచ్చి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. చట్టంలో దరఖాస్తు చేసుకున్న వారికి కొత్త జాబ్ కార్డులు, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పార, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని ఉన్న ఇవ్వడంలేదని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో పని దగ్గర త్రాగునీరు, నీడకు టెంట్, మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించి నట్లే ఇప్పుడు కూడా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టంలో ఉన్నట్టు సమ్మర్ అలవెన్సు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు ఇవ్వాలని కోరారు. ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మనెంట్ చేసి జీతాలు పెంచాలి నర్సింహ కోరారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మాట్లాడుతూ వాచర్లను, సీనియర్ మెట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, అర్హత ఉంటే ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా గుర్తించాలని డిమాండ్ చేశారు. సంవత్సరం మొత్తం పనులు కల్పించాని అన్నారు. పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యంతో పాటు, చనిపోతే 10లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాని కోరుతూ ఈనెల 30న జరిగే ధర్నాకు ఉపాధి హామీ కూలీలు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు. ఇంకా ఈ కార్యక్రమం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కటికల రామచంద్రం, ఫీల్డ్ అసిస్టెంట్ దంబడి కనకమ్మ, ఉపాధి హామీ కార్మికులు జాప మల్లేశం, ఎర్వ సబిత, బోనాల బాలలక్ష్మి, కోడేల పద్మ, ముచ్చనపల్లి మౌనిక, కటిక సంధ్య, జాప కృప , బొల్లు కవిత, బోనాల పద్మ, బోనాల అండాలు, వెంకటేష్, ఎర్ల బాల్ , జాప అనీల్, నాగమణి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారుకటిక రామచంద్రం మండల కార్యదర్శి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాజపేట

# ఏపిఎం శ్రీనివాస్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

**-మార్కెట్ల ప్రారంభ తో రైస్ మిల్లలతో కుమ్మక్కైన అధికారులను సస్పెండ్ చేయాలి**
**-సిపిఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్**



మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ:కొమురవెల్లి మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం తేలు ఇస్తారి అధ్యక్షత జరగగా ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మాట్లాడుతూ మండలంలోని ప్రధానంగా మార్కెట్లో ప్రారంభోత్సవాల్లో కనీసం కాంటాలను పట్టించుకోకుండా రైస్ మిల్లర్లతో కుమ్మక్కై ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి తనదైన శైలి తో గ్రామాల్లో మహిళా గ్రూపులతో మార్కెట్లో నడుస్తున్న క్రమంలో మార్కెట్లోకి వచ్చి కాంటాలను సమస్యలను అడగకుండా మార్కెట్లో పనిచేస్తున్న మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వాళ్లను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి యొక్క పెత్తనం రైస్ మిల్లలతో కుమ్మక్కై కాంటాల్లో సెట్టింగ్ కు పాల్పడి పెద్ద ఎత్తున రైతుల ధాన్యాన్ని చీటింగ్ చేసి అవినీతికి పాల్పడి మహిళా గ్రూపులను బదనాం చేయాలని పన్నాగం పన్ని ఈ కుట్ర చేశారని వీరికి సహకరించిన మండల స్థాయి అధికారులను విచారణ చేసి సస్పెండ్ చేసి చీటింగ్ కేసు నమోదు చేయాలి చీటింగ్ కు గురి అయిన గుర్రైన ధాన్యం డబ్బులు ఎంతయితే ఉంటదో అది విచారణ చేసి తెలిపి సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేయాలి ఐకెపి సెంటర్లలో ఏ అవసరం వైరు గాని ఇతర వస్తువులు ఏవి గాని నేనే తీసుకొచ్చి ఇస్తా మీరు ఏం తేవద్దు ఏదైనా నాతోటి మాట్లాడండి అని చెబుతూ తప్పుడు పద్ధతుల్లో బిల్లులు పెట్టుకుంటూ ఐకెపి సెంటర్లను నిర్వీర్యం చేస్తున్న ఏపీఎం శ్రీనివాస్ రెడ్డిని తక్షణం సస్పెండ్ చేసి రైతులను ఆదుకోవాలి లేనిపక్షంలో మండలంలోని అన్ని గ్రామాల రైతులను ఏకం చేసి వారిని చైతన్యం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అత్తిని శారద, ఎస్ ఎఫ్ ఐ చేర్యాల డివిజన్ తాడూరి భరత్, నీల బిక్షపతి సార్ల యాదయ్య మేకల కృపాకం

# కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని పరామర్శించిన నాయకులు



మనప్రజాప్రతినిధి//జనగామ:జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు,కొమ్మూరిని కలిసిన చేర్యాల,మండల నాయకులు కొద్దిరోజుల క్రితం కాలికి గాయం అయ్యి హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా చేర్యాల మండలం నాయకుల బృందం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని కలిసి వారి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం,చేర్యాల మండల అధ్యక్షులు కొమ్మురవి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణన్, రాంపూర్ మాజీ సర్పంచ్ రంగు శివశంకర్ గౌడ్, నల్ల పోచమ్మ టెంపుల్ చైర్మన్ గూడేపు మహేష్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైరగోని భాను ప్రకాష్ గౌడ్, చేర్యాల మండల యువజన కాంగ్రెస్ కీలక నాయకులు ఆరుట్ల వినీత్ బాబు, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పాల్గొనడం జరిగింది

# ఆసుపత్రిని వెంటనే నిర్మించాలి..

-పేదలకు మంచి వైద్యం అందుబాటులో ఉంచాలి
-మొదటి సారిగా తపాస్ పల్లి రిజర్వాయర్ ఎండిపోయింది..
-చేర్యాల లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమం..
కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పై ఎమ్మెల్యే డా. పల్లా



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం :అసెంబ్లీ సమావేశాల్లో చాలా సార్లు చేర్యాల ఆసుపత్రి గురించి నిధులు అందచేస్తే పేదలకు మంచి వైద్యం అందుతుందని కోరాను. వెంటనే ఈ ప్రాంతంలోని ఆసుపత్రి ని నిర్మించి వైద్య సదుపాయాలు పెంచాలి. మంచి వైద్యంను అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని రేణుక గార్డెన్ లో సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మెట్ట మండలాలకు సంబందించిన అరవై తొమ్మిది మంది లబ్ధిదారులకు లిపదహారు లక్షల పదమూడు వేల ఐదువందలు విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. పల్లా మాట్లాడుతూ..నియోజకవర్గాన్ని ఆరోగ్యమే మహాభాగ్యంగా మంచి ఆలోచనతో నీలిమ హాస్పిటల్ ద్వారా సేవలు కొనసాగిస్తున్నాను..దేవన్న పేట దగ్గర వెళ్ళి తపాస్ పల్లి రిజర్వాయర్ ను ఖచ్చితంగా నింపాలి..నాలుగు మోటార్లు ఆన్ చేయాలి..రెండు పంటలకు మెయిన్ టెన్స్ బిల్లులు ఇచ్చి ఆన్ చేయండి.గోదావరిలో కావాల్సిన నీళ్లు ఉన్నాయి..కెసిఆర్ గారు ఆనాడు ఎత్తడానికి కావాల్సిన మోటార్లు ఏర్పాటు చేశారు.రెండు వేల ఐదు వందలు మహిళలకు ఇవ్వలేదు..తులం బంగారం ఇవ్వ లేదు. వృద్ధులు పింఛన్ లు ఇస్తలేరు..కానీ మొదటి సారిగా తపాస్ పల్లి ఎండిపోయింది.ఆరు కోట్ల బిల్లులు ఇవ్వలేక చెరువులు ఎండిపోయాయి..ధాన్యం సేకరణ లో ప్రభుత్వం విఫలం అయింది..ఆరు కోట్లు ఇవ్వడానికి పైసల్ ఉండవ్..కానీ అందాల పోటీలకు మాత్రం పైసల్ ఉంటాయట అని ఆగ్రహం వ్యక్తం చేశారు.అందాల పోటీలకు వందల కోట్లు ఖర్చు పెట్టారు. కేవలం అరవై కోట్లు పెట్టి మా చెరువులను నింపేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ నాయకులు దాడి సిగ్గు చేటు


-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సిగ్గు చేటు
-ఇల్లంతకుంట మండల మాజీ వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్



మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 27 మే :ఇల్లంతకుంట మండల కేంద్రంలో విలేకరులతో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పైకి దాడికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను అడ్డుకోకుండా,అక్కడ అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకుల పై లాఠీచార్జ్ చేయడం దుర్మార్గం అని అన్నారు.కాంగ్రెస్ నాయకులను సూటిగా అడుగుతున్న గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్కరోజైనా సీఎం కేసీఆర్ ఫోటో పెట్టారా అని అన్నారు.నేడు మంత్రులుగా ఉన్నవారు, నాడు ప్రతిపక్షంలో ఉన్న బట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క లాంటివారు నాడు నాటి సీఎం కేసీఆర్ ఫోటో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలలో పెట్టారా అని అన్నారు.కేసీఆర్ ఫోటో పెట్టాలని నాడు బిఆర్ఎస్ నాయకులు ఏమన్నా దాడులు చేశారా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ది తెచ్చుకొని పాలనా మీద దృష్టి పెట్టాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇటువంటి చిల్లర పనులు చేస్తే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు

# వర్షం పడితే బురదమయం

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 27: చేగుంట పట్టణ కేంద్రంలోని స్టేషన్ రోడ్డు ప్రభుత్వ పాఠశాల ముందు ఎనిమిదవ వార్డ్ లోముజీబ్ ఇంటి వద్ద ఉన్న మ్యానువల్ నుండి, టీంక ఇంటి వరకు ఉన్న మ్యానువల్ పూర్తిగా నిండిపోహినహి, చిన్న వర్షం పడ్డ రోడ్లన్నీ బురదతో నిండి పోతున్నాయని, ఈ కాలనీలో ప్రతి సంవత్సరము ఎప్పుడు వర్షం పడ్డ ఇదే పరిస్థితి అని,రోడ్డుపైకి మోరిలోని బురద, మొత్తము వచ్చి వాకిట్లో నిలబడి ఉంటుందని దానిని దాటుకుంటూ, అంటించుకుంటూ, కాలనీ వాసులు తమ ఇంటిలోనికి పోవడము జరుగుచున్నదనీ,దీనివలన కాలనీ వాసులకు చాలా దుర్గంధం వేదజల్లుతున్నది అని కాలనీ వాసులు వాపోతున్నారు. కాలనీలో అడుగుపెట్టాలంటే భయం వేస్తుంది. వర్షం పడ్డప్పుడు. ఇంటి నుంచి బయటకు రావాలంటే భయపడుతున్న కాలనీ వాసులు, దీనివలన కాలనీలో క్రిములు, కీటకాలు, దోమలు, ఈగలు ఎక్కువగా వస్తున్నాయి. ఈ విషయాన్ని కాలనీవాసులు అధికారులకు, ఎన్నోసార్లు విన్నవించుకున్నారు అయినా ఏ ఒక్కరూ దీనిని పట్టించుకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, మోరి సమస్యను తీర్చాలని కాలనీవాసులు కోరుతున్నారు.



# మైసమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు



మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట భూంపల్లి: -సౌమ్య రెడ్డి కి సోమేశ్వర్ రెడ్డి గారి భరోసా-సిద్దిపేట జిల్లా, జంగపల్లి జాతీయ స్థాయిలో థాయిలాండ్ లో జరిగిన 4వ ఏషియన్ మహిళా క్రీడల్లో భారతదేశపు తరపున ఆడి సిల్వర్ మెడల్ సాధించిన సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం జంగపల్లి గ్రామ క్రీడాకారిణి పోసానిపల్లి సౌమ్యా రెడ్డి ని తన స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించిన “టిపిసిసి సీనియర్ నాయకులు మద్దుల సోమేశ్వర్ రెడ్డి, అనంతరం సోమేశ్వర్ రెడ్డి సౌమ్య తో మాట్లాడుతూ క్రీడల్లో ఇంకెన్నో విజయాలు సాధించాలని, దేశానికి, మన రాష్ట్రానికి, ఉన్న ఊరికి మరియు, కన్న తల్లిదండ్రులకి గొప్ప పేరు తీసుకురావాలని కోరారు, ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉన్న అన్ని విధాలుగా వ్యక్తి గతంగా తోడుగా ఉంటానని ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు, అలాగే జంగాపల్లి గ్రామం లో నిర్వహించినటువంటి “బొడ్రాయి పండుగ, మైసమ్మ పండుగ” లో పాల్గొని గ్రామస్థులతో కలసి అమ్మ వారి దీవెనలు తీసుకున్నారు


# శ్రీశైలం దేవస్థానం హుండీల లెక్కింపు



27(మన ప్రజాప్రతినిధి ) : జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,74,99,234/-నగదు రాబడిగా లభించింది.కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 28 రోజులలో (29.04.2025 నుండి 26.05.2025 వరకు) సమర్పించడం జరిగింది.అలాగే ఈ హుండీలో 120 గ్రాముల 100 మిల్లీగ్రాముల బంగారు, 4 కేజీల 260 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా 377 15- ఆస్ట్రేలియా డాలర్లు, 200 44- మలేషియా రింగిట్స్, 1000 హుండీల లెక్కింపులో లభించాయి. యుఎస్ఏ డాలర్లు, 25 సింగపూర్ డాలర్లు, 10 కెనడా డాలర్స్, యుకే పౌండ్సు, 30-ఈరోస్, 21%-% కువైట్ దినార్, 1000- వియత్నాం డాంగ్స్, జపాన్ ఎన్స్, 10-మాల్దీవుల రుఫియాస్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈపటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు లేని పాఠశాలను సీజ్ చేయాలి

-విద్యాశాఖ అనుమతులు రాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోండి.!
-గుర్తింపు లేని పాఠశాలలను సీజ్ చేయండి..!!



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:విద్యాశాఖ అనుమతులు రాకముందే జిల్లాలో ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల పై చర్యలు తీసుకొని ,గుర్తింపు లేని పాఠశాలలను సీజ్ చేయాలని పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ డిమాండ్ చేశారు.ఈమేరకు సిద్దిపేట జిల్లా డీఈవో శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ ,దుబ్బాక, చేర్యాల ప్రాంతాలలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు లేని వసతులు ఉన్నట్లు తల్లిదండ్రులను మోసం చేస్తూ ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా సిద్దిపేటలో రాయల్ పాత్ ,ఇందు మరియు దుబ్బాకలో వాగేశ్వారి పాఠశాలలు గుర్తింపు రాకముందే భారీ హోల్డింగ్స్ ,రంగురంగుల కరపత్రాలతో ప్రచారాలు చేస్తున్నారన్నారు. దుబ్బాకలో పాఠశాల భవనం పూర్తికాక ముందే రజినీకాంత్ రెడ్డి పాఠశాలకు శానిటరీ, ఓ.పి తదితర అనుమతులు ఇవ్వడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు . తక్షణమే ఇలాంటి పాఠశాలల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదే విధంగా కమర్షియల్ బిల్డింగులలో నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలో ఈ విద్యాసంవత్సరం అడ్మిషన్లు తీసుకోకుండా చర్యలు తీసుకోవాలని,తప్పుడు పద్ధతుల్లో ఫైర్ సేఫ్టీ అనుమతులు తీసుకున్న పాఠశాలల పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు.లేని పక్షంలో తప్పుడు పద్దతిలో అనుమతులు ఇచ్చిన సంబంధిత శాఖల అధికారుల పై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రమేష్ మరియు అఖిల్,ఆది తదితరులు పాల్గొన్నారు

# తహసిల్దార్ కార్యాలయం ముట్టడి



సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 27: ఖమ్మం జిల్లా సత్తుపల్లి సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ కూలీల పని ప్రదేశం వద్ద కూలీలతో మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారన్నారు, గత ప్రభుత్వంలో పలు సమస్యలు పరిష్కారం కాలేదు అన్నారు, ఈ ప్రభుత్వంలోనైనా ప్రజా సమస్యల పరిష్కారం కై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాల్లో ఇంటి స్థలాలు లేక ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాల వారు ఉన్నారన్నారు, అరుహులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు, ఇళ్ల స్థలాల కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు, ఈ ప్రభుత్వం స్థలం ఉన్నవారికి ఐదు లక్షలు ఇస్తామని మాట ఇచ్చింది, కానీ ఆచరణలో ప్రతి గ్రామానికి పదుల సంఖ్యలో మాత్రమే లబ్ధిదాలకు ఎంపిక చేసిందన్నారు, ఇండ్లు మంజూరు కానీ పేదల పరిస్థితి ఏమిటన్నారు, కొత్త పింఛన్లు గత ప్రభుత్వంలో మంజూరు కాలేదన్నారు, ఈ ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయడంతో పాటు ఇచ్చిన హామీ మేరకు పింఛను పెంచి ఇవ్వాలన్నారు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు హసావత్ కృష్ణ, ముత్తిని శ్రీను, ఉపాధి కూలీలు రామకృష్ణ, సత్యనారాయణ, లక్ష్మి కుమారి, రాజ్యం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పులి గుర్తుకే ఓటేసి

## భారీ మెజార్టీతో గెలిపించాలి




సదాశివపేట మే 27 మన ప్రజా ప్రతినిధి దినపత్రిక : మంగళవారం నాడుఎంఆర్ఎఫ్ గేటు మీటింగ్ లో కొత్తగొల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల ఉద్యోగ భద్రత కూడుకున్నవి కాబట్టి కార్మికులు ఒక్కసారి ఆలోచించండి మీరు వేసే ప్రతి ఓటు 1600 మంది కార్మికుల కుటుంబాల ఆధారపడి ఉంటాయి. కాబట్టి ఆలోచించి ఓటు వేయండి కొన్ని యూనియన్లు చట్టాల పేరు చెప్పి కార్మికులను మోసం చేసే ప్రయత్నం మరోసారి చేస్తున్నాయి. నిజంగానే వాళ్లకి 1947 పరిశ్రమ విధాల చట్టం పోయిన వాహన ఉండి ఉంటే 2007లో ఈ చట్టం పనిచేయలేదా అగ్రిమెంట్ ఆరు నెలల ముందు ఎన్నికలు జరిగినప్పటికీ ఎందుకు మూడు నెలలు పీరియడ్లో పోయిందో కార్మికులు తెలియజేయాలి. 16 సంవత్సరాల సర్వీస్ ఉన్న కార్మికునికి 16 వేల రూపాయల జీతం చేస్తామన్న మాటే వాసం కాదా 16 వేల జీతం చేయడానికి 1947 చట్టం పనిచేయలేదా, ఇప్పటివరకు అంటే 18 సంవత్సరాలు ఎంత నష్టం జరిగిందో మీకు తెలుసా, అధికారంలో ఉన్న బిఎంఎస్ యూనియన్ 2023 జనవరిలో సిఓడి ఇచ్చి ఉండేది ప్రధాన మార్చి నెల ఆఖరి వరకు చర్చలు పూర్తి అయ్యే అగ్రిమెంట్లు పీరియడ్ పోకుండా కార్మికులకు లాభం జరిగేది, కార్మికులకు ఏదో విధంగా మభ్య పెట్టడం మాయ చేయడం వీరికి వెన్నుతో పెట్టిన విద్య అలాగే మరో యూనియన్ 2021 లో గెలిచి బి ఎం ఎస్ గురించి మాట్లాడుతూ అధికారికంగా కమిటీ మెంబర్ మీటింగ్లో చెప్పి ఒక కార్మికులు పదివేల రూపాయలు అంటే కోటి 73 లక్షల రూపాయలు ఎవరి అకౌంట్లోకి వెళ్లారు ఇప్పటి కార్మిక సోదరులకు చెప్పలేదు అలాంటి వాళ్ళు మళ్లీ ఇప్పుడు అవలెన్స్ పేరుతో కార్మికులకు మోసం చేయడం మరో వస్తున్నారు. ఎన్నికల అయిపోయిన తర్వాత బోనస్ గురించి మాట్లాడరు కొట్టు పరిధిలో ఉంది వస్తుంది చూద్దాం అంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ కార్మిక పోరాట సమితి కార్మికులు పాల్గొన్నారు

# నాణ్యమైన విత్తనాలు





మనప్రజాప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరిపోను విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో అందుబాటులో ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని లక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణా దారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాలు నిల్వ ఉన్నాయి, ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణ దారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల సాగులో సస్య రక్షణ చర్యలకు డ్రోన్ల ద్వారా నానో యూరియాను చల్లే విధంగా రైతులను ప్రోత్సహించాలని దుకాణదారులకు సూచించారు. ఈ తనిఖీ లో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, మండల వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడేది
## బీసీ హక్కుల సాధన సమితి




నిజామాబాద్ (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):-సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు ఉద్ఘాటన అణగారిన వర్గాలైన ఉత్పత్తి కులాల అభ్యున్నతికి పోరాడేది బీసీ హక్కుల సాధన సమితి అని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఉద్ఘాటించారు. మంగళవారం నాడు నిజామాబాద్ లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... తరతరాలుగా చేతి వృత్తి దారులు, ఉత్పత్తి కులాల వారు అణచివేతకు గురవుతున్నారని వారి హక్కులను సాధించడం కోసం మడమ తిప్పని పోరాటం చేస్తామని, అందు కొరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో అన్ని మండల కేంద్రాలలో నూతన కమిటీల ఎంపిక చేస్తున్నామని ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బీసీ ఉద్యమాలలో భాగంగా బీసీ హక్కుల సాధన సమితిని బలోపేతం చేసి మా హక్కుల సాధన కై ఐక్య ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన తెలిపారు గత ఎనిమిది దశాబ్దాలుగా బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి చట్ట సభల్లో రాజకీయ రిజర్వేషన్ కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో ఉన్న బీసీ ఉద్యమాలు ఐక్య చేసి బీసీ జేఏసి నిర్మాణమే తమ ముందున్న లక్ష్యం అని ఇవాళ దేశవ్యాప్తంగా బీసీలు ఐక్యమవుతున్నారని గతంతోపోల్చుకుంటే ఇది ఎంతో మార్పు అని ఇది హర్షించ తగ్గ పరిణామం అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టి ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం ప్రతి బడ్జెట్లలోనూ నిధులు కేటాయించాలని అలాగే చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలని విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో అందరికీ సమాన వాటా అందించాలని ఆయన కోరారు నిజామాబాద్ జిల్లా సిపిఐ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ... దేశంలో బీసీలు మెజారిటీ ప్రజలు గా ఉన్నప్పటికీ ద్వితీయ శ్రేణి పౌరులుగానే బతకాల్సి వస్తోందని, ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రం లో బీసీ ఉద్యమాలు ఉపదుకోవడం హర్షించదగ్గ పరిణామం అని, ఇటీవల కాలంలో తెలంగాణలో బీసీ కుల గణన జరిగిందని బీసీ సంఘాల ఒత్తిడి మేరకు కేంద్ర ప్రభుత్వం కూడా దేశ జనగణలలో కులగణన చేపడతామని ప్రకటించడం బీసీల విజయ%శీ%గా ఆయన అభివర్ణించారు మహాసభకు ఓమయ్య అధ్యక్షత వహించగా... బీసీ హక్కుల సాధన సమితి నాయకులు టి.చక్రపాణి, కే హనుమాండ్లు, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు రాజన్న గీతా పనివారాల సంఘం జిల్లా అధ్యక్షుడు విఠల్ గౌడ్ పద్మశాలి సంఘం నాయకులు నాందేవ్, రాధా కుమార్ రేవతి పాల్గొన్నారు

# అన్యాక్రాంతం అవుతున్న
## దళితుల భూమిని కాపాడండి

మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారం గ్రామ శివారులో దళిత పేదలకు దానంగా ఇచ్చిన భూమిని కొందరు వ్యక్తులు నఖిలీ పత్రాలు సృష్టించి అన్యాయంగా ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని, వెంటనే దానిని కాపాడాలని గ్రామస్తులు హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. పూర్వం నాగారం గ్రామానికి చెందిన దేశాయిలుగా పేరు పొందిన వారికి చెందిన భూమి సర్వే నెంబర్ 421, 422, 423, 424 లలో కొన్ని వందల ఎకరాలలో ఉండగా, అందులో నుండి వారు అమ్ముకోగా మిగిలిన 5-25 ఎకరాల భూమిని ఆ గ్రామానికి చెందిన దళిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 0-10 గుంటల చొప్పున దున్నుకొని బతుకుమని దానంగా ఇచ్చారని గ్రామస్తులు కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. దళితులకు ఇచ్చిన భూమిని ఆక్రమించి, సదరు వ్యక్తులు ఆ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. తప్పుడు పత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకొని, తమకు పట్టా పాస్ బుక్ లు ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. కుక్కముడి రాజారాం, మొగిలి, చంద్రమౌళి, రాజయ్య, బండారి ఎల్లయ్య, సరోజన, అశోక్, రవి, తోట రాజయ్య, ఖిలయ్య, రాము, ప్రవీణ్ కుమార్, బండారి సూరయ్య, జాని, దేవయ్య, చిలువేరు వాణశ్రీ, ఎలుకటి సుక్కయ్య కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.



# దేవన్నపేట లో బడిబాట కార్యక్రమం

మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ లోని దేవన్నపేట గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పంచాయతీ ఆవరణలో జెడ్ పి హెచ్ ఎస్ మరియు యం పి పి ఎస్ పాఠశాలల ఉపాద్యాయులు కలసి తల్లి దండ్రుల సమావేశం మరియు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు 65 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయ్యల రాంరెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుపోలేపాక అశోక్,వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్,సూరం కర్ణాకర్ రెడ్డి, మరియు ఆటో యూనియన్, గ్రామ మహిళలు పెద్దలు పాల్గొనీ ఎస్ ఎస్ సి మండల టాపర్ వనపర్తి శ్రావ్యను అభినందించడం జరిగింది.




# ప్రభుత్వ అంగడి లో వెలసిన ఇల్లు

**అనుమతి అవసరం లేదు నాకు ఒక గుంటకు పట్టా పుస్తకము ఉంది నన్ను ఎవరు ఎం చేయలేరు**



మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 65 వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలనుండి గ్రామానికి సంబందించిన అంగడి భూమి లో వలుస కార్మికుడిగా వచ్చిన వొడారి రాజయ్య అను వ్యక్తి వచ్చి అందులో ఒక గుడిసె వేసుకున్నాడు ప్రభుత్వ భూమి కనుక గ్రామ ప్రజలు పేదవాడు కదా అని ఊరుకున్నారు ఇదే అరుసుగా భావించి కొందరు కబ్జాదారులు ధరణి లోని తప్పులను అదునుగా చేసుకొని అతనికి ఒక గుంట రిజిస్ట్రేషన్ చేపించారు దానితో మొదలుకొని ఉన్న అంగడి స్థలాని మొత్తం కబ్జా చేసి దళారులకు రిజిస్ట్రేషన్ చేపించి ప్రభుత్వ భూమిని అన్యకాంతం చేస్తున్నారు ఇది ఇలా ఉండగా గుంట రిజిస్ట్రేషన్ చేసుకున్న రాజయ్య మాత్రం మెల్లి మెల్లిగా అందులో ఇలాంటి అనుమతులు లేకుండా ఇల్లు నిర్మించుకున్నాడు ఇదేమిటి అని గ్రామ ప్రజలు ప్రశ్నించగా నాకు గుంట భూమి రిజిస్ట్రేషన్ ఉంది మీరు ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండి నాకు అన్ని అనుమతులు ఉన్నాయ్ అని మాట దాటవేసే ప్రయత్నం చేస్తున్నాడు దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు మాత్రం తీసుకోవడం లేదు ఇందులో మర్మం ఏమిటో అంటు పట్టడం లేదు ఒక గుంటే కదా అని వదిలేస్తే మొత్తం నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలం కబ్జా కోరుల వశం అవుతుంది అని గ్రామస్థులు

# కగార్ ఆపరేషన్ పై న్యాయ విచారణ జరుపాలి




మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కగార్ ఆపరేషన్ పై న్యాయ విచారణ జరుపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభల 2వ రోజు హసన్ పర్తి మండల కేంద్రంలో జరిగిన ప్రతినిధుల సభను ఉద్దేశించి కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. కేంద్రం చేసిన బూటకపు ఎన్ కౌంటర్ లపై సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలని కోరారు. చత్తీస్ ఘడ్ లో జరిగింది బూటకపు ఎన్ కౌంటర్ అయినందు వల్లనే నక్సల్ శవాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు భయపడుతున్నారని విమర్శించారు. ఈ దేశ పౌరులను చంపిన టెర్రరిస్టులను పట్టు కోవడంలో బిజెపి ప్రభుత్వం విఫలం అయిందని, అందుకే దేశ పౌరులైన మావోయిస్టులను చంపి ప్రధాని నరేంద్ర మోడీ సంబురాలు చేసుకుంటున్నారని అన్నారు. దేశ పౌరులను చంపిన టెర్రరిస్టులతో చర్చలకు సిద్దపడిన కేంద్రం ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరిపేందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. టెర్రరిస్టులకంటే మోడీకి కమ్యూనిస్టులంటేనే భయమని, అందుకు ఎన్ కౌంటర్ ల తరువాత శవాలను ఇచ్చేందుకూ భయపడుతున్నాడని అన్నారు. ఇటీవల కాలంలోనే వందలమంది మావోయిస్టులను చంపివేశారని, కమ్యూనిస్టులను తుడిచి పారేస్తామని మోడీ, అమిత్ షా ప్రగల్భాలు పలుకుతున్నారని, అలాంటి వారందరికి హిట్లర్, ముస్సోలినీ గతే పడుతుందని హెచ్చరించారు. దేశంలో అన్ని ఎర్రజెండా పార్టీలు ఏకం కావాలని, అందరూ ఏకమైతే ఎదుర్కొనే శక్తి బూర్జువా పార్టీలకు ఉండదని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ తో జత కట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నదని, అది కేసిఆర్ కు కవిత రాసిన లేఖతో స్పష్టం అయిందని అన్నారు. దేశంలో అంబానీ, ఆదానీలకు ఊడిగం చేసే మోడీతో జతకట్టేందుకు సిద్దపడుతావా కేసిఆర్ అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని, కమ్యూనిస్టులను బతికించుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందని అన్నారు. ఎన్నో పార్టీ లు పుట్టి కనుమరుగు అయ్యాయని, ప్రజాప్రయోజనాలకే నిలబడి ఉండడం వల్లనే అధికారం లేకున్నా కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల పాటు నిలబడిందని అన్నారు. సిపిఐ ఆవిర్భవించి ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి వందేళ్లు కావస్తుందని, వందేళ్ల ముగింపు బహిరంగ సభను ఖమ్మంలో ఐదు లక్షల మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు.

అంబేద్కర్ వాదులు, కమ్యూనిస్టులు ఏకం కావాలి బిసిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావురెండవ రోజు సిపిఐ మహాసభల సందర్భంగా జరిగిన ప్రతినిధుల సభను ప్రారంభించిన అనంతరం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని మార్చివేసి మను వాదాన్ని తీసుకువచ్చేందకు ప్రయత్నిస్తున్నదన్నారు. అలాగే ఆపరేషన్ కగార్ పేరుతో, వక్ఫ్ బిల్లు పేరుతో దాడి తీవ్రం చేస్తూ ముస్లింలు, క్రిష్టియన్ లను, కమ్యూనిస్టులను శత్రువులుగా చూస్తున్నారన్నారు. అందుకే దేశంలో అంబేద్కర్ వాదులు, కమ్యూనిస్టులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో తలసరి ఆదాయం పెరిగిందని, ప్రపంచంలో మన దేశం నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, తప్పుడు లెక్కలు చెబుతున్నారని, దొంగ లెక్కలు, మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. దేశంలో పేదల సంపద రెట్టింపు కాలేదని, కేవలం అంబానీ, ఆదానీ లాంటి కార్పొరేట్ శక్తుల ఆదాయమే పెరిగిందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో మన పాత్ర ఉందని, అసెంబ్లీలో సిపిఐకి ఒక్క ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ప్రజల సమస్యలపై గళమెత్తడంలో ముందున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేదంటే సిపిఐ ఆద్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్ ను రాష్ట్ర రెండో రాజధానిగా ఏర్పాటు చేసేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని, హైదరాబాద్ మాదిరిగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ రావాలని, సాఫ్ట్ వేర్ కంపెనీలు రావాలని, స్థానికులకు ఉద్యోగాలు రావాలన్నారు. వీటి సాధన కోసం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన సిపిఐని బలోపేతం చేసి ఉద్యమాలు నిర్మించాలని కోరారు. మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ హసన్ పర్తి మండలంలో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. మండలంలో ఎందరో కమ్యూనిస్టు వీరులు ప్రజల కోసం పోరాడి అమరులయ్యారని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఇప్పటి వరకు పార్టీ నిర్వహించిన కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ప్రతినిధుల సభను ఉద్దేశించి ప్రసంగించారు. తొలుత సిపిఐ జిల్లా మహాసభల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సిపిఐ పతాకాన్ని సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి ఎగురవేశారు. ఈ మహాసభకు అద్యక్షవర్గంగా మంచాల రమాదేవి, జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్

# రజకుల విద్యుత్ పెండింగ్ బిల్లులు
## ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) :రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యుడు చిలకరాజు శ్రీను ప్రభుత్వాన్ని కోరారు రజకుల సంక్షేమం కోసం గత ప్రభుత్వం చేపట్టిన 250 యూనిట్ల ఉచిత కరెంట్ పెండింగ్ బిల్లులు తక్షణమే ప్రభుత్వం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు మంగళవారం నాడు నేరేడుచర్ల పత్రిక ప్రకటనలో ఆయన తెలియజేస్తూ రజక కుటుంబాలకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రజకుల ఇస్త్రీ మరియు వాషింగ్ మిషన్లకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసిందని అట్టి పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, రజకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రజక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, వారికి రూపాయలు 5 లక్షల నుండి 10 లక్షల వరకు గ్యారెంటీ లేని రుణాలు అందించాలని కోరారు. రజక వృత్తిలో కూడా కార్పొరేట్ సంస్థలు దూరి రజక వృత్తిని చిన్నా భిన్నం చేసే పరిస్థితి రాబోతుందని వారు వాపోయారు. గత ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా అన్ని మున్సిపల్ కేంద్రాల్లో రెండు కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన విధానంతో దోబీఘా ట్ల నిర్మాణానికి పూనుకుందని ప్రభుత్వం మారడంతో వాటి నిర్మాణం మధ్యలో ఆగిపోయిందని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని వాటి నిర్మాణం పూర్తి చేయాలని, అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు కుంటల అన్యాక్రాంతకం కావడం వలన బట్టలుతుక్కోవడానికి రజకులు నానా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ధోబిఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

